- తీహార్ జైలులో లొంగిపోయిన కేజ్రీవాల్
- మద్యం తాగి డ్రైవింగ్ చేశా: పుణె బాలుడి ఒప్పుకోలు
- కువైట్ కొత్త క్రౌన్ ప్రిన్స్‌గా మాజీ ప్రధాని షేక్ సభా
- చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన 'చాంగే-6'
- విచారణకు సహకరించని ప్రజ్వల్ రేవణ్ణ

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



నిపుణ (నమస్తే తెలంగాణ Guide to Excellence)

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 3.6.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 360 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 12-19 వరకు. నక్షత్రం: అశ్విని రాత్రి 12-05 వరకు. వర్జ్యం: రాత్రి 8-21 నుంచి రాత్రి 9-51 వరకు. రాహుకాలం: ఉదయం 7-19 నుంచి ఉదయం 8-58 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-40 నుంచి పగలు 1-32 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-21 నుంచి సాయంత్రం 4-09 వరకు. గురు మౌఢ్య నివృత్తి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# పాలమూరు గుండెల్లో గులాబీ జెండా

## సీఎం సొంత జిల్లాలో బీఆర్‌ఎస్ ఘన విజయం.. స్థానిక కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో నవీన్‌రెడ్డి గెలుపు

- దశాబ్ది ఉత్సవాల వేళ కాంగ్రెస్‌కు భారీ షాక్
- సీఎం రేవంత్‌కు కొడంగల్ ప్రజాప్రతినిధుల ఝలక్
- పనిచేయని కాంగ్రెస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కౌంటింగ్ జరిగితే నష్టమని వాయిదా వేయించిన కాంగ్రెస్ పెద్దలు
- అయినా ఓటమిని చవిచూసిన హస్తం నేతలు
- కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి
- ఈ విజయం అమరులకు అంకితం: నిరంజన్‌రెడ్డి

తెలంగాణ అవతరణ వేడుకలు జరుపుకొంటున్న వేళ బీఆర్‌ఎస్‌కు అపురూప విజయం దక్కింది. ప్రలోభాలు, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాతరేసిన పాలమూరు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఉద్యమ పార్టీకే పట్టం కట్టారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డిని బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు.

తిరుగులేని విజయం సాధిస్తామని బీరాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డికి సొంత జిల్లా, సొంత నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులే కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ పాలనపై అనతికాలంలో ప్రజల్లో పెల్లుబికిన వ్యతిరేకతకు ఈ ఫలితం అద్దం పడుతున్నది.

> మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మేం 200 ఓట్ల మెజార్టీతో గెలుస్తున్నాం. ఈ గెలుపును ఎవరూ ఆపలేరు.
>
> - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్

మహబూబ్‌నగర్, జూన్ 2 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కారు షెడ్డుకు వెళ్లింది.. బీఆర్‌ఎస్ పని అయిపోయింది.. ఇక ప్రతిపక్షానికే పరిమితమైంది.. అని అహంకారంతో విర్రవీగిన హస్తం పార్టీ నేతలకు స్థానిక ప్రజానిధులు కర్రుకాల్చి వాతపెట్టారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేళ గులాబీ పార్టీకి చిరస్మరణీయ విజయాన్ని అందించారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల శాసనమండలి ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఘోరంగా ఓడించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీకి తొలి ఎన్నికల్లోనే ఓటుతో బుద్ధిచెప్పారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డిపై 109 ఓట్ల తేడాతో ఘన విజయం › 5వ పేజీలో


ఎమ్మెల్సీ ఉపఎన్నికలో విజయం సాధించిన నవీన్‌రెడ్డిని అభినందిస్తున్న కేసీఆర్


తెలంగాణభవన్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో జై తెలంగాణ అని నినదిస్తున్న బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాయకులు నామా నాగేశ్వర్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, గాదరి కిశోర్ తదితరులు

# తెలంగాణ కవచం బీఆర్‌ఎస్

## తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే కేంద్ర బిందువు

## ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డయి: కేసీఆర్

- కాంగ్రెస్ తిర్రిమొర్రి వేషాలు చూస్తుంటే పజలు తిరగబడే రోజులు వస్తున్నాయి
- కరెంటు కోతలతో రోడ్ల మీదికి ప్రజలు
- అన్నదాతను ఆగమాగం చేస్తున్నరు
- చేనేత, గీతకార్మికుల పొట్టకొడుతున్నరు
- మురికికూపాలుగా పట్టణాలు, పల్లెలు
- యావత్ తెలంగాణకే మోసం జరిగింది
- కొత్త ఉద్యమ పంథాను ఆవిష్కరిద్దాం
- నవీన్‌రెడ్డిని గెలిపించిన మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా నాయకులకు ధన్యవాదాలు
- రాకేశ్‌రెడ్డి కూడా ఘనవిజయం సాధిస్తాడు
- పాలనా బాధ్యత మళ్లీ మనమీదే పడుతుంది
- తెలంగాణ అవతరణ వేడుకల్లో కేసీఆర్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సమాజానికి బీఆర్‌ఎస్ పార్టీయే రక్షణ కవచమని, గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా ప్రజల కోసం పనిచేయాలని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పిలుపునిచ్చారు. ప్రజల ఆశలు అడియాసలు కాకుండా ఉండాలంటే.. అద్భుతమైన, నూతన ఉద్యమపంథా ఆవిష్కరించాల్సిన అవసరం ఉన్నదని పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తిర్రి మొర్రి వేషాలు, వారి కార్యక్రమాలు రాష్ట్రానికి శాపంగా మారుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్‌ఎస్ పాలనలో అనుభవించిన ఆనందం కాంగ్రెస్ పాలనలో లేకుండా పోతున్నదనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని చెప్పారు. ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం పనిచేయాలని, వాళ్ల ఆశలు అడియాసలు కాకుండా కాపాలాదారులుగా ఉండాలని, అంతకుమించిన కర్తవ్యం మనకు లేదని దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో కేసీఆర్ ప్రసంగించారు. 'అన్ని రంగాల్లోనూ అల్లకల్లోలం.. కరెంటు రాదు.. రైతుబంధు రాదు.. మంచినీళ్లు రావు.. సాగునీళ్లు రావు.. పెన్షన్లు ఎగ్గొడుతరు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తిర్రి మొర్రి వేషాలు, వాళ్లు పాల్పడుతున్న చర్యలు చూస్తుంటే చాలా › 2వ పేజీలో

> ఆయుష్షు ఉన్నంతవరకు, చివరి శ్వాసవరకు తెలంగాణ కోసం పనిచేస్త తప్ప, ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్రమించే ప్రసక్తే లేదు. తెలంగాణ ప్రజలకు ఈ వేదికగా హామీ ఇస్తున్నా. బీఆర్‌ఎస్ పుట్టిందే మీకోసం. ఎటువంటి త్యాగాలకైనా సిద్ధపడుతది. వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు.
>
> - బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

- అమరుడి బిడ్డకు అండగా..



### కానిస్టేబుల్ కిష్టయ్య యాదిలో..

- అమరుడి కూతురికి కేసీఆర్ ఆర్థికసాయం
- వైద్య విద్యలో పీజీ చదువుతున్న ప్రియాంక › 3
- ఫీజు కోసం రూ.24 లక్షల చెక్కు ఇచ్చిన కేసీఆర్
- కిష్టయ్య కుటుంబంతో కలిసి గులాబీ బాస్ భోజనం

### నేడు ముగింపు వేడుకలు.. జిల్లాల్లో జాతీయ పతాకావిష్కరణ › 3

- ఎట్టకేలకు అమరులకు నివాళి..


గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం నివాళులు అర్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రులు జూపల్లి, పొంగులేటి, కోమటిరెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ తదితరులు

# 3 జోన్లుగా తెలంగాణ

## గ్రీన్ తెలంగాణ కోసం సర్కార్ మాస్టర్ ప్లాన్-2050

> ప్రపంచానికి తెలంగాణ దిక్సూచి కావాలి. మన విజయ పతాక దేశవిదేశాల్లో సగర్వంగా ఎగరాలి. మన బ్రాండ్ హైదరాబాద్ ప్రపంచ బ్రాండ్ కావాలి. తెలంగాణను ప్రపంచ గమ్యస్థానంగా మార్చాలన్నదే మా తపన. సాంస్కృతిక, ఆర్థిక పునరుజ్జీవనం దిశగా అడుగులేస్తున్నాం.
>
> –సీఎం రేవంత్‌రెడ్డి

- రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాను పిలిస్తే తప్పేమిటి?
- ఏ పదవి, హోదా లేకుండా గాంధీ జాతిపిత కాలేదా?
- ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నదే సంకల్పం
- రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్‌ఆర్ పరిధిలోని ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, ఓఆర్‌ఆర్ నుంచి ట్రిపుల్ ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని సబ్ అర్బన్ తెలంగాణగా, ట్రిపుల్ ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా అభివృద్ధి చేస్తామని వివరించారు. గ్రీన్ తెలంగాణ కోసం 'మాస్టర్ ప్లాన్-2050'ని రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో › 5వ పేజీలో

- అమరుల కుటుంబాలకు అవమానం..



### మేం సన్మానానికి అర్హులం కాదా?

- అమరుల పేర్లను కూడా సీఎం తలచుకోలే › 3
- జనాన్ని చూసేందుకా మమ్మల్ని ఆహ్వానించింది
- అమర వీరుల చిత్రపటాలతో కుటుంబాల నిరసన
- ట్యాంక్‌బండ్‌పై ఉద్యమకారులనూ అనుమతించలే

### 5 శాతం పెరిగిన టోల్ చార్జీలు

- జాతీయ రహదారుల అథారిటీ ఉత్తర్వులు › 9
- స్థానికుల నెలవారీ పాస్ రూ.340కి పెంపు

### అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పంట దిగుబడి రాక మనస్తాపం
- జనగామ జిల్లాలో విషాదం › 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 67 | 145 | 242 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 167 | 276 |

Conditions Apply

Issued in the interest of consumers


# మోటర్లు నడపాలె.. నిధులివ్వండి!

- పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులోని వట్టెం, ఏదుల పంప్‌హౌస్‌లు సిద్ధం
- 'సీతారామ'లోనూ 3 పంప్‌హౌస్‌లు పూర్తి.. డ్రైరన్ కోసం ఎదురుచూపు
- విద్యుత్తు సరఫరా కోసం నిరీక్షణ.. ట్రాన్స్‌కోకు చార్జీలు చెల్లిస్తేనే కనెక్షన్
- 160 కోట్లకు అధికారుల ప్రతిపాదనలు.. సర్కారు నుంచి స్పందన కరువు



హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : 'అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని' అన్నట్టు తయారైంది ప్రస్తుత సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి! ఎత్తిపోతలకు సిద్ధమైనా.. మొదలు పెట్టలేని దుస్థితి దాపురించింది! మోటర్ల బిగింపు పూర్తయినా వాటిని నడిపి చూద్దామంటే పవర్ సర్వీస్ కనెక్షన్ లేక 'సీతారామ', 'పాలమూరు రంగారెడ్డి' ప్రాజెక్టుల్లో పంపుల డ్రైరన్ కోసం అధికారులు ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నారు. విద్యుత్తు సరఫరా కోసం నిధులు కావాలని మొరపెట్టుకున్నా రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు కనికరించడం లేదు. సీతారామ, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లలోని పలు పంపింగ్ స్టేషన్లు ఇప్పటికే సిద్ధమయ్యాయి. మోటర్ల బిగింపు కూడా › 9వ పేజీలో



# సిక్కింలో ఎస్‌కేఎం ప్రభంజనం

- అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి జయకేతనం
- 32 స్థానాలకుగానూ 31 స్థానాలు కైవసం
- ఒకే స్థానానికి పరిమితమైన ప్రతిపక్ష ఎస్‌డీఎఫ్
- రెండుచోట్లా ఓడిపోయిన మాజీ సీఎం చామ్లింగ్
- బీజేపీకీ ఘోర పరాభవం.. ఓడిన రాష్ట్ర అధ్యక్షుడు

› 8

# అరుణాచల్ మళ్లీ బీజేపీదే

- 46 స్థానాల్లో కమలం పార్టీ ఘన విజయం
- వరుసగా 3వసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం
- కేవలం ఒక్క స్థానానికే పరిమితమైన కాంగ్రెస్
- మరోసారి ముఖ్యమంత్రిగా పెమా ఖండూ?

### ప్రభాకర్‌రావును హరీశ్ కలిశాడు!



- అంత రహస్యంగా అమెరికా వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చింది?
- ఫోన్ ట్యాపింగ్‌లో అప్రూవర్‌గా మారుతారనే బీఆర్‌ఎస్ భయం › 9
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి ఆరోపణ

# రుజువు చేయకుంటే ముక్కు నేలకు రాస్తవా?



- కోమటిరెడ్డికి మతి భ్రమించింది
- పోయి డాక్టర్‌కు చూపించుకో
- న్యూస్ చానళ్లలో స్క్రోలింగ్, బ్రేకింగ్ కోసం చిల్లర వ్యాఖ్యలు
- ఆరోపణలపై చర్చకు రెడీనా?
- మాజీ మంత్రి హరీశ్ సవాల్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మతి భ్రమించిందని, ఆయన డాక్టర్‌కు చూపించుకోవడం మంచిదని మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు పలికారు. విదేశీ పర్యటన సందర్భంగా తాను ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును కలిసినట్టు వెంకట్‌రెడ్డి చేసిన ఆరోపణపై తీవ్రంగా స్పందించారు. తాను అమెరికాలో › 9వ పేజీలో



# ముందే నైరుతి పలకరింపు

- 6 తర్వాత తెలంగాణకు రుతుపవనాలు
- ఆదివారం ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి
- రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు
- హైదరాబాద్ సహా రాష్ట్రంలో కురిసిన వాన
- పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): కేరళను మే 30న తాకిన నైరుతి రుతుపవనాలు ఆదివారం కర్ణాటక మీదుగా రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఈ నెల 6 తర్వాత రుతుపవనాలు తెలంగాణను తాకే అవకాశం ఉంది. ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం మొఖాసిగూడలో ఈదురుగాలులకు ఇండ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. ప్రభుత్వ › 7వ పేజీలో